జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు : 14

2 లో..



ప్రజావాణికి 57 దరఖాస్తులు

## అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం
# పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మండల ప్రత్యేక అధికారులు మండలాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇంకా ప్రారంభించని ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, ముఖ్యంగా అకాల వర్షానికి...మిగతా 2లో



# మునుగోడు నియోజకవర్గంలో .. నూతన ఎక్సైజ్ పాలసీ..!?

- మునుగోడులో ప్రభుత్వ ఆబ్కారి నిబంధనలు చెల్లవు
- రోజుకు 4 గంటలు మాత్రమే వైన్ షాపులు నడపాలి
- సిట్టింగ్ పర్మిట్ రూములు ఉండకూడదు
- బెల్ట్ షాపులకు తావు లేదు
- ఓనర్లు సిండికేట్ కారాదు
- స్థానిక మండల వాసులే టెండర్ లు వేయాలి
- ప్రభుత్వ ఆదాయంతో సంబంధం లేదు
- దశలవారీగా మద్య నిషేధం జరగాలి
- ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి
- మునుగోడు లో టెండర్ దారులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హెచ్చరికలు..!?

వార్త 2లో

# భారీ వర్షానికి పౌల్ట్రీ ఫారంలో కోళ్లు మృతి

**చౌటుప్పల్ అక్టోబర్ 13 ( ప్రజా జ్యోతి) :**

చౌటుప్పల్ మండలంలో సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం వల్ల పత్తి, వరి పంటలు దెబ్బతిని, పౌల్ట్రీ ఫారంలలో కోళ్లు మరణించి రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిది. పెద్ద కొండూరు గ్రామ పంచాయతీ నక్కలగూడెం గ్రామానికి చెందిన రైతు యాస యాదిరెడ్డి కోళ్లఫారం లోకి భారీ వర్షం వల్ల వర్షం నీరు చేరి సుమారు ఆరు వేల కోళ్లు నీటిలో తడిసి మరణించాయి. కోళ్ల ఫారం వద్ద సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కోళ్ల ఫారం లోకి వచ్చిన వర్షం నీటిలో కోళ్లు ఊపిరి ఆడక మృతి చెందగా, కోళ్లు మరణించడం వల్ల రైతుకు లక్షల రూపాయలలో నష్టం జరిగిందని రైతు యాది రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



## రోడ్డు ప్రమాదల నివారణకు పకడ్బందీగా
# చర్యలు చేపట్టాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**భువనగిరి అక్టోబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు అమలు కాకపోతే ఎన్ హెచ్ ఎ ఐ అధికారుల పై వ్యక్తం చేశారు.ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)



దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ప్రత్యేక అధికారులు అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలలను తనిఖీ చేయాలని, అలాగే మండల స్థాయిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులను సైతం పర్యవేక్షించాలని చెప్పారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించి నమోదును పెంచాలని డీఈవో బిక్షపతిని ఆదేశించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మిస్తున్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రం పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులతో అనేకమంది మరణిస్తున్నారని, ఇందుకు గాను వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా సిపిఆర్ పై అవగాహన శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఆర్ పై అవగాహన కై ఈ నెల 13 నుండి 17 వరకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఆయా శాఖల ద్వారా అవసరమైన వారి పేర్లను పంపిస్తే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సిపిఆర్ ప్రాధాన్యత, గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ద్వారా ప్రథమ చికిత్స అందించే అంశంపై రూపొందించిన ప్రతిజ్ఞను సమావేశానికి హాజరైన వారందరితో చేయించారు. ఈ నెల 24 లోగా జిల్లాలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు పంపించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా అధికారులతో కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు. కాగా ఈ సోమవారం 90 మంది వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించగా, అందులో 45 రెవెన్యూ శాఖకు సంబంధించి రాగా, మరో 45 వివిధ శాఖలకు వచ్చాయి.

# ప్రజావాణి కి 57 దరఖాస్తులు

## జిల్లా అదనపు కలెక్టర్

## కే.సీతారామారావు

**సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):**

సోమవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రజవాణి లో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు స్వీకరి ంచారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నా వాటి పై దృష్టి సారించి తక్షణం పరిష్కరించే ందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజవాణి లో భూములకు సంబంధించి 20 ఫిర్యాదులు,డి పి ఓ కి 6,మున్సిపల్ కమిషనర్ లకి 6,స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారికి 4,ఇతర అధికారులకు 21 ఫిర్యాదులు మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని,జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు,హౌజింగ్ పి డి సిదార్ధ,డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్,డి సి ఓ పద్మ,డి ఇ ఓ అశోక్,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,సంక్షేమ అధికారులు దయానంద రాణి,శంకర్,శ్రీనివాస్,నరసింహారావు,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపర్టీడె ంట్లు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో..

# నూతన ఎక్సైజ్ పాలసీ..!?

**మునుగోడు లో ప్రభుత్వ ఆప్కారి నిబంధనలు చెల్లవు**

**రోజుకు 4 గంటలు మాత్రమే వైన్ షాపులు నడపాలి**

**సిట్టింగ్ పర్మిట్ రూము లు ఉండకూడదు**

**బెల్ట్ షాపులకు తావు లేదు ఓనర్లు సిండికేట్ కారాదు**

**స్థానిక మండల వాసులే టెండర్ లు వేయాలి**

**ప్రభుత్వ ఆదాయంతో సంబంధం లేదు**

**దశలవారీగా మద్య నిషేధం జరగాలి**

**ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి**

**మునుగోడు లో టెండర్ దారులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హెచ్చరికలు..!?**

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎక్సైజ్ పాలసీ మునుగోడు నియోజకవర్గంలో చెల్లుబాటు కాదని హుకుం జారీ చేశారు. మునుగోడు నియోజకవర్గం లో వైన్ షాపులకు నూతన ఎక్సైజ్ పాలసీని ప్రవేశపెట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలతో సంబంధం లేకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైన్ షాపుల టెండర్ దారులకు రాజగోపాల్ రెడ్డి పలు సూచనలతో కూడిన హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఆదాయం కోసం ఎలాంటి ఎక్సైజ్ పాలసీని రూపొందించినా సరే ఇక్కడ మాత్రం తాను చెప్పిన విధంగానే వైన్ షాపుల పనితీరు ఉండాలని హెచ్చరిస్తున్నారు. మునుగోడు క్యాంప్ కార్యాలయంలో రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ వైన్ షాపుల నిర్వహణపై స్పష్టమైన విధానాలు అవలంబించాలని సూచించినట్లుగా వీడియోలు వార్తలు, ప్రచార మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మునుగోడు నియోజకవర్గం లో వైన్ షాపులను రోజుకు కేవలం నాలుగు గంటలు మాత్రమే నడిపించాలని సూచిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటలకు ఓపెన్ చేసి రాత్రి 8 గంటలకు షాపులను మూసివేయాలన్నారు. టెండర్దారులంతా స్థానిక మండల వాసులు అయి ఉండాలన్నారు. వైన్ షాపుల యజమానులు సిండికేట్ కావద్దని, సిట్టింగ్ పర్మిట్ రూములను నడిపించవద్దని, కల్తీ మద్యం అమ్మ వద్దని హెచ్చరించారు. వైన్ షాపులన్నీ గ్రామం బయటనే ఉండాలన్నారు. ప్రభుత్వ ఆదాయంతో సంబంధం లేకుండా మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలను కాపాడానికే ఈ నిబంధనలను తీసుకువస్తున్నట్లు రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ నిబంధనలే అమలు చేస్తాం..

## రామన్నపేట ఎక్సైజ్ సిఐ బాలాజీ నాయక్

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వైన్ షాపుల నిర్వహణ జరుగుతుందని రామన్నపేట ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్ స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గం లో ప్రత్యేక నిబంధనలు అంటూ ఏమీ ఉండవని ఆయన వివరించారు.

# చట్టాలపై అవగాహనతో బాలికలు రక్షణ పొందాలి..! - న్యాయమూర్తి అరుణ్ తేజ్



**మిర్యాలగూడ, అక్టోబర్ 13,( ప్రజాజ్యోతి ):**

చట్టాలపై అవగాహన తోటి బాలికలు మహిళలు రక్షణ పొందాలని మిర్యాలగూడ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ అన్నారు.అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురంలో గల ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా రాజ్యాంగంకల్పించినటువంటి హక్కులు, ఆ హక్కుల ద్వారా ఏర్పడినటువంటి చట్టాలు ఆ చట్టాల ద్వారా ఏర్పడినటువంటి రక్షణ గురించి వివరించారు. ఫోక్సొ, ర్యాగింగ్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్,ఉమెన్ ట్రాఫికింగ్ యాక్ట్, గృహహింస చట్టం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం, తదితర చట్టాల పైన పూర్తి అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. జూనియర్ సివిల్ జడ్జ్ పిల్లలతో ఇంటరాక్టివ్ మెథడ్ లో వారి యొక్క సమస్యలను ఏ విధంగా పోలీస్ స్టేషన్,కోర్టు వరకు తీసుకురా రావచ్చును, తద్వారా ఏ విధంగా న్యాయం పొందవచ్చునో తెలియజేశారు.బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా దురుద్దేశంతో దుర్బుద్ధితో వ్యవహరిస్తే వారి పైన చట్ట ప్రకారం ఫిర్యాదు చేయాలని సూచించారు. సీనియర్ న్యాయవాది ధూపాటి మట్టయ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందేందుకు యువత ప్రశ్నించాలన్నారు.సమాజంలో బాలికల అభివృద్ధి చెందినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని వారికి సంబంధించిన హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ మెంబర్స్ పానెల్ అడ్వకేట్లు రాయరపు భాస్కర్, డి. రాజశేఖర్ నాయక్, పద్మయ, డి బాలు నాయక్, అడ్వకేట్స్ పారా లీగల్ వాలంటీర్స్ మహేశ్వరి, రషీద, ప్రమీల, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సరిత, సిబ్బంది పాల్గొన్నారు.



# సర్వేల్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులకు గ్రూప్ వన్ పోస్టులు








## ఒకరు డిఎస్పీ, మరొకరు ట్రెజరరీ అకౌంట్స్ ఆఫీసర్ గా ఎంపిక

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఇద్దరు పూర్వ విద్యార్థులకు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో ఏ. భరత్ కుమార్ రెడ్డి కి డిఎస్పీగా, వి కార్తీక్ కు ట్రెజరరీ అకౌంట్స్ డిపార్ట్మెంట్లో ఆఫీసర్ గా ఉద్యోగాలు సాధించారు. ఇప్పటికే గురుకుల పాఠశాలలో చదివిన అనేకమంది పూర్వ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు ఇంజనీర్లుగా ఎంపికై పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారు. కళాశాలలోనూ చదివిన ఇద్దరు విద్యార్థులు గ్రూప్ వన్ పోస్టులు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. డీఎస్పీగా ఎంపికైన భరత్ కుమార్ రెడ్డి ది నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి. పాఠశాల విద్యను పాలెం గ్రామంలోని న్యూ లిటిల్ రోజ్ హైస్కూల్లో చదివారు. ఇంటర్మీడియట్ సర్వేల గురుకులంలో పూర్తి చేశాడు. డిగ్రీ కర్నూలులోని సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాడు. ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో డీఎస్పీగా ఎంపికయ్యాడు. వి కార్తీక్ మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రానికి చెందిన విద్యార్థి. పాఠశాల విద్యను రామాయంపేటలోనే పూర్తిచేసిన కార్తీక్ ఇంటర్మీడియట్ను సర్వేలు గురుకుల కళాశాలలో చదివాడు. డిగ్రీ కర్నూలులోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో చదివాడు. పీజీ ఉస్మానియా కళాశాలలో పూర్తిచేసి గ్రూప్ ఫోర్త్ ఉద్యోగం చేస్తూనే గ్రూప్ వన్ ఉద్యోగాన్ని సాధించాడు. ఇంటర్మీడియట్ సర్వేల్ గురుకుల కళాశాలలో చదవడం వల్లనే తమ జీవితాలలో మార్పులు వచ్చాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రూప్ వన్ ఉద్యోగాలు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకు మాజీ ప్రిన్సిపల్ కెవి వెంకట నరసయ్య వారిని అభినందించారు.

# అయ్యప్ప స్వాములకు 7వ రోజు జరిగిన అన్న ప్రసాద వితరణ



**అనంతగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని తెలంగాణ శబరిమల గా పేరొందిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్నదానం 7వ రోజు సైతం ఘనంగా కొనసాగింది.అయ్యప్ప దీక్ష చేపట్టిన 280 మంది స్వాములు అన్న ప్రసాద వితరణ బిక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులకు పాత్రులు కావాలని కోరారు. అన్నదానానికి దాతలుగా వ్యవహరిస్తున్న వారిపై స్వామి వారి కరుణ కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. 58 రోజులపాటు జరిగే ఈ అన్న ప్రసాద వితరణకు దాతలు ఎవరైనా ఉంటే సహకరించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలోపందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు,గాదం లింగయ్య, పి. నరసింహారావు, , వట్టి కృష్ణయ్య,అల్లెబోయిన కోటయ్య,గాదం శ్రీను,సంగబోయిన ఉపేందర్ సి హెచ్ రామకృష్ణ, స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ అక్టోబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

:మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన నోముల మురళి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బందారపు నవీన్ గౌడ్ (దాత), మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట నోముల వెంకటేష్,జువ్వగాని నరసింహ,నోముల మల్లేష్, నోముల రాజమల్లు,నోముల వెంకటేష్,నోముల శ్రీశైలం, నోముల రాములు,మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలి...!

**మిర్యాలగూడ, అక్టోబర్ 13,( ప్రజాజ్యోతి ):**

శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ ఎంసీపీ ఐ(యు) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు)జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసిన భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల భరత్, మచ్చ సైదులు వస్కుల కిరణ్ సుజేందర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ్స్ కు కేటాయించిన మద్యం షాపులలో ఇతరుల జోక్యం సహించమంటూ...!భారీ బైక్ ర్యాలీ



**మిర్యాలగూడ, అక్టోబర్ 13,( ప్రజాజ్యోతి ):**

గౌడ్స్ కు కేటాయించిన మద్యం షాపులలో ఇతరుల జోక్యం సహించ బొమంటూ మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ చౌక్ నుండి ఫ్లైఓవర్ వరకు సాగర్ రోడ్ లో నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండు శ్రీరాములు గౌడ్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, గుండు నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మద్యం షాపుల కేటాయింపులో ప్రభుత్వం గౌడ కులస్తులకు రిజర్వేషన్ కల్పించినప్పటికీ, కొంతమందిబడాబాబులు , ఇతర ప్రాంతాలకు చెందిన వారు అమాయక గౌడ కులుస్తులను బినామీ గా పెట్టి షాపులు దక్కించుకుంటూ మా పొట్ట కొడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లు జరిగిన ఈ వ్యవహారాన్ని ఇకపై సహించేది లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల వారు గాని,డబ్బులున్న బడా బాబులు కానీ మిర్యాలగూడ సర్కిల్ పరిధిలో గౌడ కులస్థులకు కేటాయించిన షాపులలో తలదూర్చితే ఊరుకునేది లేదంటూ తేల్చి చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సహకారంతో వాటిని మేమే దక్కించుకుంటామని హెచ్చరించారు . ఈ అంశంలోరాజకీయాలకతీతంగా గౌడ కులస్తులంతా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. గౌడ సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు జెర్రిపోతుల రాములు గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్,పాండు గౌడ్, మహేష్ గౌడ్, అంజయ్య గౌడ్, గుణగంటి శ్రీనివాస్ గౌడ్, పోలగాని నరసింహ గౌడ్, మల్లేష్ గౌడ్, బూర రమేష్ గౌడ్, అన్ని పోయిన తిరుపతయ్య గౌడ్, ఎస్ ఉదయ భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పోషణ మాస కార్యక్రమంలో సామూహిక శ్రీమంతాలు

**గుండాల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):**




గుండాల మండల కేంద్రంలోని రైతు వేదికలో మోత్కూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు హాజరై కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా రక్తహీనతలో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో డబ్బులు వృధా చేయకుండా ఐసిడిఎస్ సిబ్బంది సూచన మేరకు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఆకుకూరలు పప్పు దినుసులు వీరి సూచన మేరకు పాటించినట్లయితే మహిళలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం తో పాటు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పప్పులు ఆకుకూరలు చిరుధాన్యాల తో ఏర్పాటు చేసిన వివిధ రకాల వంటకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ జోష్ణ, మార్కెట్ వై చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ ఎండి సమీర్, ఎంపీడీవో చండీరాణి, డిప్యూటీ తాసిల్దార్ నీలిమ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు షమీంబి యాకూబ్ పాషా బేగం గుండు వాణి అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు బాలింతలు చిన్నపిల్లల గర్భిణీ స్త్రీలు ు పాల్గొన్నారు.

# శివాలయంలో కొత్త షెడ్ ప్రారంభం



**చింతలపాలెం, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) :**

చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన షెడ్ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సుమారు ?7 లక్షల వ్యయంతో ఈ షెడ్ నిర్మించామని, భవిష్యత్తులో దేవాలయ అభివృద్ధి కోసం మరిన్ని పనులు చేపడతామని తెలిపారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి, కాకునూరి హనీమిరెడ్డి, గురు స్వామి వీరంరెడ్డి సుధాకర్ రెడ్డి, దేవాలయ పూజారి శాండిల్య, దొండపాటి వెంకటరెడ్డి, తోడేటి మహత్యం, చిత్తలూరి వీరబాబు, జంగాల పుల్లయ్య, అంబటి రంగారెడ్డి, కాకునూరి రామిరెడ్డి, కారంగుల హుస్సేన్, లింగరాజు, వాంకుడోత్ హుస్సేన్, దేవాలయ సభ్యులు వీరస్వామి, ఎగుటి నాగరాజు, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలి

## ఏఐసిసి పరిశీలకుడినీ కోరిన అన్నెపర్తి జ్ఞాన సుందర్



**తుంగతుర్తి, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట డిసిసి అధ్యక్ష పదవి రేసులో తాను ఉన్నానని టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిని ఎంపిక చేయడానికి జిల్లాకు వచ్చిన ఏఐసిసి పరిశీలకుడు శరత్ రావత్ ను కలిసి తాను జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో ఉన్నానని తెలిపారు. పార్టీ కొరకు ప్రజల కొరకు 1985 నుండి నిర్విరామంగా విశ్రాంతి లేకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని తెలిపారు. గతంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని నామినేషన్ కూడా వేశానని కాంగ్రెస్ పార్టీ పెద్దలు నామినేషన్ ఉపసంహరించుకోవాలని కోరడంతో తాను తన నామినేషన్ ఉపసంహరించుకున్నానని తెలిపారు. తనకు టికెట్ రాలేదని ఎప్పుడు బాధపడలేదని తెలిపారు. ఎందుకంటే నా సంకల్పం గొప్పది ప్రజల కొరకు జీవిస్తున్నాను ప్రజల కొరకు పనిచేస్తున్నాను ప్రజాసేవలో మరణించాలనే సంకల్పంతో జీవిస్తున్నాను కాబట్టి ఏనాడు నేను పదవుల కోసం ఆశపడలేదని అన్నారు. ఈసారి రాహుల్ గాంధీ స్వయంగా పర్యవేక్షణ చేస్తుండడంతో తనకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నానని తెలిపారు. నాకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి పార్టీ అధినేత నాయకత్వం ఎంపిక చేస్తే పార్టీని బలోపేతం చేసి వచ్చే పార్లమెంట్ శాసనసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

# బైకు కారు డి వ్యక్తికి తీవ్ర గాయాలు... తెగిపడిన కాలు

**కోదాడ టౌన్, అక్టోబర్ 13 ( ప్రజా జ్యోతి):**

బైకు కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం 65 నెంబర్ జాతీయ రహదారి వద్ద సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కుర్రి నర్సయ్య తన ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా, విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో నర్సయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కారు ఢీకొనడంతో కాలు ఎగిరి రోడ్డు మీద పడింది. వెంటనే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని, 108 సహాయంతో క్షతగాత్రుడిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. సోదరుడు కుర్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హనుమా నాయక్ తెలిపారు.



# అంగన్వాడి టీచర్లు హెల్పర్ల సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలుగా బొలిశెట్టి భాస్కరమ్మ.

**పెన్ పహాడ్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ బొలిశెట్టి భాస్కరమ్మ సూర్యాపేట జిల్లా అంగన్వాడి టీచర్లు హెల్పర్ల సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆ సంఘం మహాసభలో రాష్ట్ర కార్యదర్శి పి జయలక్ష్మి సమక్షంలో ఆమె ఎన్నికయ్యారు. ఈసందర్భంగా భాస్కరమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడి టీచర్లు హెల్పర్ల సమస్యల కోసం నిరంతరం పోరడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. యూనియన్ బలోపేతం కొరకు అందరూ సహకరించాలని అంగన్వాడి టీచర్లకు హెల్పర్ల ను కోరారు.



# చిన్న వర్షానికి గుండాల తాసిల్దార్ కార్యాలయం చిత్తడి

**గుండాల అక్టోబర్ 13 ( ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి బిల్డింగ్ మీద నిలువ ఉన్న నీళ్లతో ఆఫీస్ కార్యాలయంలో రికార్డు మొత్తం తడిసి ముద్దయ్యాయి కార్యాలయం గోడల వెంట కిటికీల ద్వారా ఆఫీసులోనికి నీళ్లు కారడంతో కార్యాలయం బిల్డింగ్ మీద పిచ్చి చెట్లు గడ్డి పెరిగి బిల్లింగ్ మీది నీళ్లు బయటికి పోకుండా పూర్తిగా ఆఫీసు లోపలికి లీక్ అవుతున్న దృశ్యం కార్యాలయ సిబ్బందికి తెలియజేసిన కూడా మాకు సంబంధం లేదు అనే ధోరణితో సమాధానం చెప్పిన మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు స్పందించి వెంటనే ఈ కార్యాలయానికి తుదిమెరుగులు దిద్ది ఆఫీసు రికార్డు ఖరాబ్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉన్నది.



# అక్రమ పిడిఎస్ బియ్యం నిల్వ పట్టివేత... కేసు నమోదు

**రాజాపేట, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామంలో భూక్య మిట్యా ఇంట్లో సుమారు 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను కనుగొని సీజ్ చేసి ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు.

# పండించిన పత్తిని విక్రయించేందుకు స్లాట్ బుక్ చేసుకోవాలి : ఏవో

**రాజాపేట, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి)**

పత్తిని పండించిన రైతులు తమ పంటను విక్రయించేందుకు తప్పకుండా స్లాట్ బుక్ చేసుకోవాలని రాజపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపారు. సోమవారం ఆమె విలేకరులకు వివరాలు చెబుతూ నిబంధనల ప్రకారం పత్తి నాణ్యత ఉండాలని, ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం ద్వారా ఏ ఈ ఓ ల వద్ద ఆన్లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని, నిర్ణయించిన తేదీ, ఎంపిక చేసుకున్న మిల్లులోనే రైతు తాము పండించిన పత్తి పంటను విక్రయించాలని ఏవో చెప్పారు.

# ప్రజల భద్రత పోలీసుల ముఖ్య విధి

**బాణాసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి**

**సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజాజ్యోతి) :దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా (పటాకులు) విక్రయానికి సంబంధించి అధికారుల నుండి అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ నరసింహా ఒక ప్రకటనలో తెలిపారు.అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే క్రాకర్స్ విక్రయం జరగాలి.అనుమతి లేకుండా ఇతర ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం నిషిద్ధం.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర సంఘటనలను నివారించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు.బాణాసంచా తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరపవద్దు అని స్పష్టం చేశారు.అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను పెట్టినట్టైతే వారిపై ఎక్స్-ప్లోజివ్ యాక్టు ప్రకారంగా కఠిన చర్యలు తీసుకొనబడును.



క్రాకర్స్ విక్రయదారులకు సూచనలు:

1. సంబంధిత అధికారుల నుండి ముందుగా అనుమతి పొందాలి. 2. కేవలం గుర్తించిన ప్రదేశాల్లోనే విక్రయం చేయాలి.
3. భద్రతా ప్రమాణాలు పాటించాలి.
4. క్యూ పద్ధతి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి.
5. నిభందనలు మించి ఎక్కవ ధరలకు అమ్మవద్దు.
6. టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను.
7. జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు.
8. దుకాణాల మధ్య కనీస దూరం పాటించాలి.
9. అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలి.
10. విద్యుత్ లైన్ల దగ్గర బాణాసంచా నిల్వ చేయరాదు.
11. మైనర్లు (చిన్నపిల్లలు) విక్రయంలో పాల్గొనరాదు.

సూర్యాపేట జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి ప్రమాదాలకు దూరంగా ఉంటూ ఉత్సవాలు సురక్షితంగా,శాంతియుతంగా జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ తెలిపారు.

# కొండగడపలో ఆక్రమనిర్మాణాల కూల్చివేత

## వరద కాల్వ ఆక్రమించి అక్రమ నిర్మాణాలు

## భారీ వర్షంతో బజార్లను, ఇళ్లను ముంచేత్తిన వరద





మోత్కూర్ అక్టోబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో వరద కాలువను ఆక్రమించి కట్టిన అక్రమ నిర్మాణాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ కె.సతీష్ కుమార్ కూల్చివేశారు. 33 ఫీట్ల వెడల్పుతో ఉన్న వరద కాలువను (గొలుసు కాల్వ)ఆక్రమించి



సుమారు 8 మంది ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. సోమవారం ఉదయం భారీ వర్షం కురియడంతో వరద నీరు వెళ్లే పరిస్థితి లేక వరద నీటితో వీధులన్నీ జలమయమయ్యాయి. పలు ఇళ్లలోకి నీళు వచ్చాయి. సుమారు నడుము లోతు నీళ్లు నిలిచి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, మోత్కూర్ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో గ్రామానికి వెళ్లి జేసీబీ సహాయంతో కాల్వ వెంట ఆక్రమించి కట్టిన నిర్మాణాలను తొలగించారు. ఆక్రమణలను తొలగించకుండా ఇళ్ల యజమానులు అడ్డు తగిలి మున్సిపల్ సిబ్బంది, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. గతంలోనే ఆ అక్రమ నిర్మాణాలపై గ్రామస్తులు కలెక్టర్ సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వరద కాలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని సుమారు మూడు నెలల క్రితం 8 ఇండ్ల యజమానులకు నోటీసులు ఇవ్వడంతో పాటు ఆ ఇళ్లకు మార్కింగ్ సైతం చేశారు. ఆక్రమణలు తొలగించకపోవడంతో ఉదయం కురిసిన భారీ వర్షానికి వరద నీరు ఎక్కడికక్కడే నిలిచి బజార్లను, ఇళ్లను ముంచెత్తింది. వరద నీరు వెళ్లేలా కాల్వ వెంట కొంతమేర తొలగించడంతో వరదనీరు వెళుతుంది. రెండు రోజుల్లోగా వరద కాలువ ఆక్రమించి కట్టిన నిర్మాణాలను తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ వారికి అవకాశమిచ్చారు. గడువు లోగా ఆక్రమణలు తొలగించని పక్షంలో మున్సిపాలిటీ నుంచి మార్కింగ్ పెట్టిన మేరకు కూల్చివేస్తామని హెచ్చరించారు.

# పారదర్శకంగా నూతన డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుంది

## సంఘటన్ సృజన్ అభియాన్ కు విస్తృత ప్రచారం కల్పించాలి

## ఏఐసిసి పరిశీలకులు శరత్ రౌత్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఐసిసి పరిశీలకులు శరత్ రౌత్ అన్నారు.ఈ కార్యక్రమానికి మీడియాలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆయన అన్నారు.సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం నాడు జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొదట గుజరాత్ లో విజయవంతంగా నిర్వహించిన తరువాత,మధ్యప్రదేశ్,ఉత్తరాఖండ్,పంజాబ్,ఝార?ండ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయం సేకరించి డిసిసి అధ్యక్షులు ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు.ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడం కోసం,దేశవ్యాప్తంగా యువతను కలవడం కోసం భారతదేశము యొక్క సమైక్యత సమగ్రత కోసం భారత్ జోడో యాత్రని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మరియు మణిపూర్ నుంచి ముంబై వరకు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలిశారని ఆయన ఈ సందర్భంగా అన్నారు.యువ నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం పార్టీలో సంస్కరణలు తీసుకురావడంలో భాగంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం జిల్లా వ్యాప్తంగా మండలాలు,గ్రామాలలో తాను పర్యటిస్తానని అందరి అభిప్రాయాలు తెలుసుకుని డిసిసి అధ్యక్షుని ఎంపికలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ,ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల నుండి ఆరుగురు పేర్లు ఏఐసిసికి పంపిస్తామని,వారిలో ఒకరిని డిసిసి అధ్యక్షునిగా ఎఐసిసి ఎంపిక చేస్తుందని ఆయన తెలిపారు.పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పౌర సమాజం ఎన్జీవోలను కలుస్తానని,ఎవరైనా తమ అభిప్రాయం తెలుపవచ్చని ఆయన అన్నారు.ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయం ప్రకారం ఉత్తమమైన వ్యక్తులను తాను సెలెక్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,ఏఐసిసి జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వరరావు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు,జిల్లా పాల్గొన్నారు.

# అధ్వానంగా తుంగతుర్తి ఆర్టిసి బస్టాండ్

## కంప చెట్లతో నిండి శిథిలావస్థకు చేరిన వైనం

## నిరుపయోగంగా మరుగుదొడ్లు

## తిష్ట వేసిన సమస్యలు

## ప్రభుత్వాలు, నాయకులు మారిన...మారని తుంగతుర్తి రూపురేఖలు

**తుంగతుర్తి, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మెయిన్ రోడ్ పై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ బస్టాండు ను నిర్మాణం చేపట్టారు. కొన్ని సంవత్సరాలపాటు మంచిగా సేవలందించిన బస్టాండు రాను రాను ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా మారింది. తుంగతుర్తి మీదుగా ప్రతిరోజు బస్సులు సూర్యాపేట, తిరుమలగిరి మీదుగా హైదరాబాద్, దిల్ సుఖ్ నగర్ తదితర ప్రాంతాలకు రాకపోకలు



సాగిస్తుంటాయి. కానీ బస్టాండ్ తలరాత మారక పోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు.బస్టాండ్ కనపడకుండా ఒకవైపు కంప చెట్ల తో నిండిపోయి ఉంది. మరోవైపు బస్టాండ్ పరిసరాలు చెత్త చెదారం తో నిండి అధ్వానంగా దుర్గంధం వెలువడుతుంది.బస్టాండ్ లోకి వెళ్లాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. ప్రస్తుతం బస్టాండ్ బిక్ష గాళ్లకు అడ్డా గా మారింది. బస్టాండులో రెండు షెటర్లు కిరాయిల కోసం నిర్మించిన బస్టాండులో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణంతో కూడి ఉండడంతో అవి కూడా నిరుపయోగంగా





మారాయి. ఎప్పుడో నిర్మించిన మరుగుదొడ్లు నీటి సౌకర్యం తలుపులు లేక శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండు శిథిలావస్థకు చేరుకొని ఉండడంతో ఇటీవల పడిన వర్షాలకు కురుస్తుంది. ప్రస్తుతం బస్టాండ్ లోకి ప్రయాణికులు వెళ్లాలంటేనే అపరిశు భ్రమైన వాతావరణం దుర్గంతో కూడిన వాసన తో లోపటికి వెళ్లలేక మెయిన్ రోడ్డుపైనే బస్సు ఎక్కుతున్నారు. ఈ బస్టాండ్ లో బస్సు వేళలు తెలిపేందుకు గతంలో ఇక్కడ కంట్రోలర్ ను ఏర్పాటు చేశారు. ఏమైందో ఏమోగానీ గత కొన్ని సంవత్సరాలుగా కంట్రోల్ సైతం ఏర్పాటు చేయడం లేదు. ఇటీవల పడిన వర్షాలకు బస్టాండు వెనుక నీరు నిలిచిపోయి దుర్గంధం వేద జల్లుతుంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి కంపచెట్లను తొలగించి బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు మరుగుదొడ్లకు వరమ్మతులు చేసి వినియోగం లోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్.... లక్ష్మీనారాయణ

ఈ విషయం డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ ను వివరణ కోరగా తుంగతుర్తి బస్టాండ్ లో నెలకొన్న పరిస్థితి తన దృష్టికి వచ్చిందని, వారం రోజుల్లో కంప చెట్లు తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయనున్నట్లు తెలిపారు.

# ఊరికి దూరాన వైన్ షాపు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు



**మునుగోడు, అక్టోబర్, 13,( ప్రజా జ్యోతి)**

ఆఫ్కార్ ఎస్సై కి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మునుగోడు నియోజకవర్గంలోని చండూరుగట్టుప్పల్,నాంపల్లి, మర్రిగూడ,చౌటుప్పల్ మండలాలలో కొత్తగా టెండర్లు వేసే ప్రతి ఒక్కరూ షరతులు పాటించాలని షరతులు పాటించకపోతే టెండర్స్ వేయవద్దు అని వైన్ షాప్స్ నిర్వాహకులు ఇకనుండి ప్రతి రోజు సాయంత్రం 4 గం.ల నుండి రాత్రి 8 గం.ల వరకు మాత్రమే మద్యం అమ్మాలి మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలి ఇతర మండలానికి చెందిన వాళ్ళు టెండర్లు వెయ్యకూడదు వైన్ షాప్ లు ఊరి బయట మాత్రమే పెట్టాలి వైన్ షాప్ కు అనుబంధం గా (సిట్టింగ్) పర్మిట్ రూమ్ ఉండవద్దు ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దు లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పడిశాల గ్రామంలో వర్షానికి కూలిపోయిన ఇల్లును పరిశీలిస్తున్న ఆర్ఐ



**గుండాల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని పెద్ద పడిశాల గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పెద్ద పడిశాల గ్రామానికి చెందిన తోట సత్తమ్మ ఇల్లు కూలిపోవడంతో కారోబార్ శాఖపురం శేఖర్ స్థానిక తాసిల్దార్ కు సమాచారం ఇవ్వడంతో ఆర్ఐ ప్రభుదాస్ జూనియర్ అసిస్టెంట్ వెంకన్న స్పందించి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి నివేదికను పై అధికారికి పంపుతామని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో రోజ్ బడ్స్ విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్ అక్టోబర్ 13( ప్రజా జ్యోతి ) : హైదరాబాద్ లో బాష్యం బ్లుమ్స్ పాఠశాలలో ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్, ఇండియన్ యోగ థేరపిస్ట్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి యోగ పోటీలు సోమవారం నిర్వహించారు.ఈ యోగ పోటీలో చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన రోజ్ బడ్స్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన అఖిల్, అన్విక్షా, రాకేష్, లిథి ప్రియన్, ఉమేష్ సాత్విక్ బంగారు పథకాలు సాధించగా,ఆహిల్, సోహేల్, ఎం. శివమణి, ఐ. శివమణి, షైబాజ్, రక్షిత్, దీపక్ చందా, విశాల్, హర్షవర్ధన్, రేష్మా లు వెండి పథకాలు కైవసం చేసుకున్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, యోగ ఉపాధ్యాయురాలు సరిత ను పాఠశాల ప్రిన్సిపల్ జానీ బేగం అభినందించారు.



# అకాల వర్షానికి తడిసిన ధాన్యం

## - ధాన్యం ను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య

**చౌటుప్పల్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి ) :**

రైతుల సమస్యల పరిష్కారం కోసం శక్తువంచన లేకుండా కృషి చేస్తున్నట్లుగా చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి చౌటుప్పల్ మార్కెట్ యార్డులో రైతులు తెచ్చి కుప్పలుగా పోసిన వారి ధాన్యం తడిసిపోవడంతో చైర్మన్ వెంకటయ్య పరిశీలించారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, ధాన్యం కొనుగోలు పై ఉన్నతాధికారుల తో మాట్లాడతానని చైర్మన్ రైతులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వీరమల్ల సత్తయ్య, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది ఉన్నారు.



# ఈ నెల 25 న హుజూర్ నగర్ లో జాబ్ మేళా

**-యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**-జాబ్ మేళాకు ముఖ్య అతిధిగా హాజరుకానున్న రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్,ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**








**హుజూర్ నగర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**

సమాజంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, యువత ఉన్నత చదువులు చదువుకొని ఎలాంటి ఉద్యోగం లభించక నిరుద్యోగంతో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, అందుకే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఈనెల 25న హుజూర్ నగర్ పట్టణంలోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఆయన హుజూర్ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఈ నెల 25 న నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.సింగరేణి కంపెనీ,పరిశ్రమల శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా లో ఐటి,సేవా,నిర్మాణ, వాణిజ్య, ఫార్మారంగలకు చెందిన 150 కంపెనీలు హాజరుకానుండగా ,సుమారు 3000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.2018 నుండి పది,ఇంటర్, డిగ్రీ,ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ లలో ఉత్తీర్ణత సాధించిన వారు ,అలాగే 2026 లో ఉత్తీర్ణత సాధించబోయే వారికి ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హత ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొవాలని మంత్రి కోరారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిశ్రమల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరై వారికి కావలసిన ఉద్యోగులను ఎంపిక చేసుకోవాలని కోరారు. జాబ్ మేళా కు హాజరయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని,అలాగే స్థానికులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని, స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని మంత్రి నిర్వాహకులకు సూచించారు.డీట్ (డి ఈ ఈ టి - డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) ప్రతినిధి వంశీ మాట్లాడుతూ మంగళ వారం జాబ్ మేళా పోస్టర్ ను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా ఆవిష్కరించి క్యూ ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తామని, అభ్యర్థులకు ముందుగానే ఏ కంపెనీకి అర్హత ఉందో తెలిపే విధంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామని, 3 నుంచి 5 కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరయ్యేవిధంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అభ్యర్థులు కనీస వివరాలతో కూడిన రేజ్యూమ్ లను 5 జిరాక్స్ కాఫిలను తీసుకొని జబ్ మేళా కు రావాలని, ఒరిజినల్ సర్టిఫికెట్స్ అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశానికి హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, సింగరేణి కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్, చందర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శంకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,అధికారులు తదితరులు హాజరయ్యారు.

# డిఎస్పీ కార్యాలయం లో డి ఐ జి చౌహాన్ తనిఖీ లు

**మిర్యాలగూడ, అక్టోబర్ 13,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని డిఎస్పీ కార్యాలయాన్ని మహబూబ్నగర్ రేంజ్ డి ఐజి ఎల్ ఎస్ చౌహన్ సోమవారం తనిఖీ చేశారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని వాడపల్లి పోలీస్ స్టేషన్ లో గిరిజన యువకుడి పై ఎస్సై దాడి చేశారన్న ఆరోపణలపై విచారణ అధికారిగా ఉన్న డి ఐ జి చౌహన్ క్షేత్రస్థాయి విచారణలో భాగంగా డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజుల ఆధ్వర్యంలో డి ఐ జి చౌహన్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని డీఐజీ స్వీకరించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వాడపల్లి ఎస్సై పై వచ్చిన ఆరోపణల పై విచారణ జరిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు సమాచారం.ఈ విషయం పై పూర్తి వివరాలు వెల్లడించేందుకు అధికారులు సుముఖత వ్యక్తం చేయక పోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, వన్ టౌన్ టూ టౌన్ సిఐలు నాగభూషణరావు, జెట్టి సోమ నరసయ్యు, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయ శాస్త్రవేత్తలతో,రైతులకు అవగాహన కార్యక్రమం



**మునగాల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా నేడు యాసంగి పప్పు పంటలు, నూనె పంటల సాగుపై సూచనలు మరియు పత్తి రైతులకు కిసాన్ కపాస్ యాప్ పై శిక్షణ కార్యక్రమాన్ని మండలంలోని మునగాల ,ఆకుపాముల, రేపాల రైతువేదికలలో నిర్వహిస్తున్నట్లు మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు. పత్తి పంట పండించిన రైతులు ప్రభుత్వ ప్రతి కొనుగోలు కేంద్రాలలో పత్తి అమ్ముకోవడానికి తప్పనిసరిగా ఈ కిసాన్ కంపాస్ యాప్ ఇన్స్టాల్ చేసుకుని అందులో రైతులు స్లాట్ బుక్ చేసుకొని అమ్మడానికి తీసుకెళ్లడానికి రైతులకు నేడు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. కావున ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.

# బిల్డింగ్ పైనుంచి దూకిన మోడల్ స్కూల్ విద్యార్థిని

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి) : మోడల్ స్కూల్ పాఠశాల భవనం పైనుంచి విద్యార్థిని సాత్విక దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన దూకడంతో తీవ్ర గాయాల పాలైన సంఘటన సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జరిగింది. మండలంలోని జనగామ గ్రామానికి చెందిన కొండూరు సాత్విక మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నది. దసరా సెలవుల అనంతరం తల్లిదండ్రులు సాత్వికను పాఠశాలకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం పాఠశాల లో డిజిటల్ క్లాస్ కోసం ఉపాధ్యాయుడు పిలవడంతో విద్యార్థులందరూ వెళ్లిపోయారు. ఆ సమయంలో పై అంతస్తులో ఉన్న సాత్విక భవనం పైనుంచి కిందికి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కానీ అదృష్టవశాత్తు తీవ్ర గాయాలతో బయటపడింది. ఈ విషయాన్ని గమనించిన విద్యార్థులు ఉపాధ్యాయులు సాత్వికను చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ కాలికి శరీరానికి తీవ్ర గాయాలైనట్లు గుర్తించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకువెళ్లాలని సూచించారు. దీంతో సాత్వికను హైదరాబాద్ కు తరలించారు. మోడల్ స్కూల్ హాస్టల్ లో ఉండడం ఇష్టం లేకనే సాత్విక పాఠశాల భవనం నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

# ఉపాధి కూలీలు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి

**గరిడేపల్లి, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలందరూ కచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని గరిడేపల్లి ఎంపీడీవో సరోజ కోరారు. సోమవారం మండల పరిధిలోని కితవారిగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీల ఈ కేవైసీ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల బోగస్ హాజరుకు, ఒకరి బదులు ఒకరు పనికి రావడం లాంటి వాటికి చెక్ పెట్టేందుకు జాతీయ మస్టర్ పర్యవేక్షణ సంస్థ యాప్ లో కూలీల వివరాలు ఈకేవైసీ నమోదు తప్పనిసరి చేసిందని, ఈ విధానంలో కూలీల జాబ్ కార్డులకు ఆధార్ ని అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ఒకరికి బదులు మరొకరు పనికి వచ్చే అవకాశం ఉండదని, మృతుల పేర్లు నమోదు చేసే అవకాశం ఉండదని ఆమె తెలిపారు.గరిడేపల్లి మండలంలోని 32 గ్రామపంచాయతీలో 39,451 మంది వర్కర్లు ఉండగా అందులో 25266 మంది



యాక్టివ్ వర్కర్లు ఉన్నారని,అందులో ఇప్పటికే 60 శాతం వరకు ఈ కేవైసీ పూర్తి చేశామని మిగతా పదివేల మందికి త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన సిడబ్ల్యూసి డైరెక్టర్





**నాగార్జునసాగర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సోమవారం సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ ఆశిష్ కుమార్,డిప్యూటీ డైరెక్టర్ రోహిత్ సింగ్ లు సందర్శించారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా వీరు నాగార్జునసాగర్ కు చేరుకున్నారు మంగళవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టును పరిశీలించనున్నారు.సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనాన్ని సందర్శించి బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించారు. అనంతరం బుద్ధ చరితవనం,ధ్యానవనం, స్థూప వనాలను సందర్శించి మహా స్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరాన్ని వీక్షించారు.వీరికి బుద్ధవనం అధికారులు శాసన,రవిచంద్రలు బుద్ధవనం సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. అనంతరం మహాస్థూపం సమావేశ మందిరంలో బుద్ధవనం ప్రాజెక్టు వివరాలు తెలిపే వీడియోని వీక్షించారు.వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు.వీరితో పాటు సాగర్ డ్యాం ఏఈలు కృష్ణయ్య,స్వర్ణ తదితరులు ఉన్నారు.

# సిట్ విచారణ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం.

**రాహుల్ 'ఓటు చోరీ' ఆరోపణలపై సిట్ విచారణకు నో**

**సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం**

**రాజకీయ వివాదాలకు కోర్టులు వేదిక కాదని**

**స్పష్టీకరణ**

**ప్రత్యామ్నాయ వేదికలను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచన**

**'ఓటు చోర్ – గద్దీ ఛోడ్' అంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యల దుమారం**

**హైదరాబాద్,**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన 'ఓటు చోరీ' ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఇది రాజకీయ స్వభావం ఉన్న అంశమని, దీని కోసం న్యాయస్థానాలను వేదిక చేసుకోరాదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు దాఖలైన ప్రజా ప్రయో జన వ్యాజ్యాన్ని (పిల్) కొట్టివేసింది. ఇటీవల రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'లో మాట్లాడుతూ బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఓటు చోర్ – గద్దీ ఛోడ్' అనే నినాదంతో, కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతోనే అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో బీజేపీ, ఈసీ కలిసి ఓట్లు దొంగిలించాయని, త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో కూడా ఇదే పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తారని అన్నారు. "కొందరు పారిశ్రామికవేత్తల కోసం ప్రజల ఓటు హక్కును దొంగిలించాలని చూస్తున్నారు.

# పూరన్ కుమార్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ

**న్యూఢిల్లీ,**

చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు (సోమవారం) పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీ ఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడించారు ఉపముఖ్యమంత్రి. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భండి భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమ నీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# నిజం, ధర్మం మన వైపు ఉంది: కేటీఆర్

**హైదరాబాద్,**

జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. నిజం, ధర్మం కూడా బీఆర్ఎస్ పక్షానే ఉన్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ పార్టీ గురించి, రేవంత్ రెడ్డి గురించి హైదరాబాద్ నగర ప్రజలకు బాగా తెలుసని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కలేదని అన్నారు. అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని గుర్తుచేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు సైతం ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కానీ, ఒక్క ముస్లిం ఎమ్మెల్సీ కానీ లేరని ఆయన విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అజారుద్దీన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి పోటీ చేశారని, ఈసారి కూడా ఆయన టిక్కెట్ ఆశిస్తారని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయనను తప్పించేందుకు కేవలం కాగితంపై 'ఎమ్మెల్సీ' అని రాసి మోసం చేశారని విమర్శించారు. అజారుద్దీన్‌కు ఇచ్చే ఎమ్మెల్సీ నిలబడదని రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని ఆయన తెలిపారు. షేక్‌పేటలో కబరస్థాన్‌కు ఇచ్చిన స్థలం కూడా ఆర్మీకి చెందినదని, అది కూడా కోర్టులో నిలబడదని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పారని, అది కూడా కోర్టులో నిలబడలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసినా ప్రజలను మోసం చేయడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బీసీలను, మైనార్టీలను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు గట్టిగా బుద్ధి చెబితే, ఢిల్లీలోని అధిష్ఠానం సైతం ఉలిక్కిపడుతుందని వ్యాఖ్యానించారు. ప్రజలు మోసపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొందని అన్నారు. దుర్గాదేవిలాగా, కాళికాదేవిలాగా కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని ఇప్పుడు ప్రతి మహిళ అంటోందని అ న్నారు.